




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 12 | జనవరి | 2023 | పేజీలు : 3


# ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించాలి: కలెక్టర్



**సూర్యాపేట జనవరి 11 మనం ప్రతినిధి:** గ్రామ పంచాయితీలలో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు తప్పక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల పై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని గ్రామా పంచాయితీలలో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభలలో ప్రాధాన్యత ఇచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటికి అనుగుణంగా సభ తీర్మానాలతో సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ సభలకు మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామ సభలలో గర్భిణిలకు సి సెక్షన్ వలన కలిగే అనారోగ్యంపై అవగాహన కల్పించాలని, తద్వారా సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిఓలు గ్రామ పంచాయితీ సెక్రటేరిలకు పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఈ నెల 18న నిర్వహించబోయే కంటివెలుగు కార్యక్రమంపై సభల నిర్వహాణపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి కిరణ్, జడ్పీ సిఈఓ సురేష్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

## – మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి



**హుజూర్‌నగర్, జనవరి 11, మనం న్యూస్:** మహిళలు ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోని స్వయం శక్తితో ఎదగాలని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. పట్టణంలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో మున్సిపాలిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నాప్కిన్, వెడ్డింగ్ మిషన్, ఇన్సివేటర్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఈ పరికరాల వినియోగం, వస్తువుల ఉప్పతుల తయారి తదితర అంశాలపై మహిళలకు అవగాహణ కల్పించి శిక్షణ పొందిన అనంతరం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వీర్లపాటి గాయత్రి భాస్కర్, చిలకబత్తిన సౌజన్య ధనుంజయ, శానిటరి ఎన్స్‌స్పెక్టర్ రిజత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**సూర్యాపేట టౌన్ జనవరి 11 మనం న్యూస్:** పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం కమీషనర్ పి రామాంజులరెడ్డితో కలిసి నిర్మాణ పనులను పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ లో వెజ్, నాన్‌వెజ్, ఫ్లవర్, బోక్ స్టోర్ మార్కెట్‌లు ఉన్నాయనితెలిపారు. వ్యాపారుల సౌకార్యార్థం మార్కెట్ కమిటీ నిధులు, ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 20 కోట్లు, పట్టణ ప్రగతి నిధులు రూ.3. 20 కోట్లు, రాష్ట్రప్రభుత్వ నిధులు రూ. 4 కోట్లు, మొత్తం 7. 20 కోట్లతో 165 కమర్షియల్ షాపులు, ఓపెన్ వెజిటేబుల్స్ ఇంటిగ్రెటేడ్ మార్కెట్‌లో నిర్మాణపనులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఇఇజికెడి ప్రసాద్, ఇ సత్యారావు, ఎఈ సుమంత్ తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన పడాల





**ఆత్మకూర్(ఎం), జనవరి 11(మనం న్యూస్) :** మండలంలోని పుల్లయిగూడెం గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సహకారంతో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా సెల్‌ఫోన్, కంప్యూటర్ ముందే గడిపేస్తూ శరీరదారుఢ్య ఆటలకు దూరం అవుతున్న కాలంలో ఇలాంటి క్రికెట్ పోటీలు నిర్వహించి గ్రౌండ్‌కు దగ్గర చేయడానికి ఈ టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు అనేవి సహజం కానీ శరీర దారుఢ్యానికి, స్నేహభావం గ్రామాల మధ్య ప్రేమ పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు, కాశీనాథ్, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ఉప అధ్యక్షులు నాగం సత్తిరెడ్డి, క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సుభాష్‌రెడ్డి, మహేష్, నరేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## – గ్రంథాలయ చైర్మన్ పిన్నని సంపత్

**హుజూర్‌నగర్, జనవరి 11, మనం న్యూస్:** నిరుద్యోగ యువతియవకులు వచ్చిన అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని గ్రంథాలయ చైర్మన్ పిన్నని సంపత్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్, గ్రూప్స్, టీచర్ వంటి ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఉపయోగపడు పుస్తకాలను బుధవారం గ్రంథాలయ చైర్మన్ సంపత్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, మేదస్సు పొందవచ్చని, తాము ఎంచుకున్న లక్ష్యాలు సాధించడానికి పుస్తకాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీధర్‌రెడ్డి, పఠాకులు వెంకట్‌కృష్ణ, విజయ్, చిట్టిబాబు, మనోజ్, రమేష్, నర్సింహ, రోజా, వీన, పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో అవిశ్వాస తీర్మానం




**తుంగతుర్తి జనవరి 11 మనం న్యూస్:** మండల పరిధిలోని అన్నారం గ్రామ పంచాయితీ అవరణలో నేడు ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానంను ఉదయం 11 గంటలకు సూర్యాపేట ఆర్‌డీఓ, ఎంపిడీఓ బీంసింగ్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం జరగనుంది. ఇటివల జరిగిన నాటకీయ పరిణామాల దృష్ట్య హస్తం పార్టీ కొందరు వార్డు మెంబర్‌లు బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఉపసర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం రసవత్తరంగామారింది. ఇరు పార్టీల బలబలాలను నిరూపించుకోవడానికి వేదికగా మారబోతుంది. గత డిసెంబర్ 13న పేట ఆర్డీఓ కు 1, 5, 6,7, 10, 11ల వార్డుల సభ్యులు మిట్టగడుపల సతీష్ 12వ వార్డు సభ్యులు, మిట్టగడుపుల లావణ్యపై 7 గురు సభ్యులు కలిసి అవిశ్వాస తీర్మానం చేపట్టాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఆర్‌డీఓ స్థానిక ఎంపిడిఓ బీంసింగ్‌కు నివేదిక సమర్పించాల్సింగా కోరారు. ఈ నెల 12న అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిందిగా వార్డు సభ్యులకు నోటిసులు చేరవేయాలని ఆదేశించారు. ఇట్టి విషయాన్ని ఎంపిడిఓ బీంసింగ్‌ను వివరణ అడుగగా అవిశ్వాస తీర్మానం గ్రామ పంచాయితీ పరిధిలో వార్డు సభ్యులు చేతులెత్తి తమ ఓటును వినియోగించుకోవాల్సి ఉంటుందని, మేజారీటి సభ్యుల అంగీకారమే గెలుపు ఓటములు నిర్ధేశిస్తాయని తెలిపారు. అయితే ఈ అవిశ్వాస తీర్మానంలో గెలిచేందుకు ఆయా పార్టీలకు చెందిన నేతలు ప్రస్టేజీగా తీసుకుని డబ్బులను సైతం వెదజల్లుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## స్వామి నారాయణ్ గురుకుల్‌లో ముగ్గుల పోటీలు



**సూర్యాపేట టౌన్ జనవరి 11 మనం న్యూస్:** సంక్రాంతి పండుగ సంబ రాలలో భాగంగా బుధవారం దురాజ్‌పల్లి సమీపంలోని స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ విద్యాసంస్థలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ ఆనంద్ విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీ ప్రారంభించారు. గెలిచిన విజేతలను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హర్షిక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నిరుద్యోగులకు శిక్షణ కూడిన ఉద్యోగం

**సూర్యాపేట జనవరి 11 మనం ప్రతినిధి:** మైనార్టీ కార్పోరేషన్ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థాయిలో మైనార్టీ నిరుద్యోగులైన, బౌద్దులు, సిక్కులు, ముస్లీం, జైనులు, పార్శీలకు వృత్తులతో కూడిన శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తామని బుధవారం మైనార్టీ సంక్షేమ అధికారి టి విజేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వయస్సు 18-35లోపు, యువతి,యువకులు వారి ఆధాయ ధృవీకరణ పత్రంతో ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు ఈనెల 13 తేదిలోపు చేసుకోవాలని పేర్కోన్నారు. ఇతర వివరాలకు చరవాణి సంఖ్య 7396170502 ను సంప్రదించాల్సిందిగా పేర్కోన్నారు.

## రెండోవిడత కంటి వెలుగు విజయవంతం చేయాలి: ఎంపిపి



**నడిగుడెం జనవరి 11 మనం న్యూస్:** జిల్లాలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి యాతకుల జ్యోతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు ఇతర అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందిస్తుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రణాళిక బద్ధంగా అధికారులు పాటించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి బండెటి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో నాగేశ్వర్రావు, ఎంపిడిఓ ఎర్రయ్య, ఎపిఓ లింగా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గోన్నారు.

## సంక్రాంతి సంబురాలు




**సూర్యాపేట టౌన్ జనవరి 11 మనం న్యూస్:** ఈ నెల 14న ఉదయం జీతెలుగులో ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబురాలను నిర్వహిస్తున్నట్లు ఆ చానల్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా జీ తెలుగు కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతు ప్రేక్షకులను టివికి కట్టి పడేసే కార్యక్రమాలు, వినోదాన్ని పంచే నటినటిమణులు, పాటలు, ఆటలు, ఉట్టి కొట్టడం, ప్రత్యేక భోజనం, సిరీయల్ ఆర్టిస్టులు, యాంకరేల ఎనర్జిటిక్ ఫర్మార్మెన్స్ వంటివి వీక్షకులకు నచ్చుతాయని, ఈ ప్రోగ్రాం 15వ తేదిన సాయంత్రంతో ముగుస్తుందని పేర్కోన్నారు. ఆద్యాంతం ఎంతో నవ్వులు పూయిస్తు, నటినటులు తమ జీవితభాగస్వాములతో కలిసి ఇందులో పాల్గోంటారని, అంతేకాకుండా డిజె టిల్లు ఫేం నటి నేహా శెట్టి ఈ సంబురాల్లో పాల్గోంటారని తెలిపింది. వీక్షకులు, జీతెలుగును అభిమానించే వారు ఈ కార్యక్రామాలను చూసి ఆనందించాలని కోరారు.

## సమాజంలో మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి: ఎంపీపీ భవానీ పవన్ కుమార్

**చింతపల్లి జనవరి 11(మనం న్యూస్):** నేటి సమాజంలో మహిళలందరూ అన్నీ రంగాల్లో రాణించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తోందని ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)బీ.జే ఫంక్షన్ హాల్లో మహిళలకు 11 మంది వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన 50 మంది మహిళలు, యువతులు ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. అందరికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య వార్డు సభ్యులు జమ్ముల జంగయ్యగౌడ్, తమ్మడగోని శంకర్, ఎండి.రఫీయా, బాణాల దయాకర్, అంగిరేకుల లక్ష్మీ, తుప్పరి పార్వతమ్మ, రాజు, కే.లక్ష్మణ్, రామిని నగేష్, ఎండి.ఖలీల్, సందపట్ల రాజేష్ సాగర్, బాదేపల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**హుజూర్‌నగర్,జనవరి11,మనంన్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని పీర్లచావిడి సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న ముగ్గుల పోటీల్లో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆసక్తి ఉన్న మహిళలందరూ పాల్గొన వచ్చని ఎటువంటి ఫీ చెల్లించాల్సిన అవసరం లేదని పోటీల్లో విజేతలైన వారికి మొదటి బహుమతి 5,116, 2వ బహుమతి 3,116, 3వ బహుమతి 2,116తో పాటు 10మందికి కన్సోలేషన్ బహుమతులు పాల్గొన్న ప్రతిఒక్కరికి ఒక గిఫ్ట్ ఇసుతన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి చేపూరి నర్సింహాచారి, పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, కర్నె కృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, బ్రహ్మచారిలు పాల్గొన్నారు.

## పేరును తొలగించాలి

**చింతపల్లి జనవరి 11(మనం న్యూస్):** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నీరా హబ్‌కు వేదామృతం అని పేరు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతుందని, వెంటనే తొలగించాలని బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. హైందవజాతిని అవమానించడమేనని వెంటనే సీఎం కేసీఆర్ ప్రభుత్వం దృష్టి సారి ంచి వేదామృతం అనే పేరును తొలగించుటకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## సిపిఎం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్యాపేట టౌన్ జనవరి 11 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ నూతన కార్యవర్గ సభ్యులుగా 11 మందిని మంగళవారం ఎంపిక చేసినట్లు మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపిక అయినవారు మల్లు నాగర్జున రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, బుర్రి శ్రీరాములు, ధరావత్ రవినాయక్, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపెల్లి సైదులు, నగరపు పాండు, ఏకలక్ష్మీ, వెంకటేశ్వర్‌రావు, కోటగోపిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.




## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట టౌన్ జనవరి 11 మనం న్యూస్:** రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని డిఐఈఓ ప్రభాకర్, ఆ సంఘం గౌరవ సలహాదారుల చేత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ.... విద్యారంగం సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఉచిత బస్ పాసు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు చామకూరి మహేందర్, ఎస్‌కే షరీఫ్, ధరావత్ దినేష్, సతీష్, తరుణ్, వాసు, శివ, గౌతమ్ హరినాథ్ తదితరులు పాల్గోన్నారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దుచేయాలి

**గుండాల, జనవరి 11(మనం న్యూస్) :** గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంధాలయ ఆవరణలో నిర్వహించిన సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేరళ తమిళనాడు తెలంగాణతో పాటు దేశవ్యాప్త బిజెపి ఇతర ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సిపిఎం పార్టీ మొదటి నుండి విధానపరంగా గవర్నర్ల వ్యవస్థకు వ్యతిరేకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతరబోయిన అంజయ్య, లింగయ్య, ఖలీల్, బిక్షం, బాలయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.





## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**గుండాల, జనవరి 11(మనం న్యూస్) :** మండలంలోని రామవరం, మరిపడిగా వెల్మజాల, అనంతారం, సుద్దాల గ్రామాలలో బుధవారం ఆయా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిలాకర కోఆప్షన్ మెంబర్ ఎండి ఖలీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులతో పాటు నాయకులు గోల్కొండ రాములు, అట్లా రంజిత్‌రెడ్డి, బొమ్మిడి మల్లారెడ్డి, మోగులాల్, కాసం నగేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల, జనవరి 11(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీనివాసులు, సంఘం జిల్లా జాయింట్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గార్లపాటి సోమిరెడ్డి కార్యాలయ సిబ్బంది భువనగిరి మల్లేష్, ఎండి అక్బర్, నవిత తదితరులు పాల్గొన్నారు.

## కమల నెహ్రూ హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం



**నాగార్జునసాగర్, జనవరి 11(మనం న్యూస్) :** నాగార్జునసాగర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో తేదీ జనవరి 12గురువారం సమయం 10గంటలకు స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, విజయపురి టౌన్ ఎస్ఐ బి రాంబాబు ఆధ్వర్యంలో కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడును. ఈ రక్తదాన శిబిరంలో నందికొండ పట్టణ ప్రజలు, యువకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# సమిష్టిగా సీఎం కేసీఆర్ పర్యటనను జయప్రదం చేస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 11 (మనం ప్రతినిధి) :** సమిష్టిగా సీఎం కేసీఆర్ కొత్తగూడెం పర్యటనను జయప్రదం చేస్తామని, కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. నేడు కొత్తగూడెం నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సిఎం కార్యక్రమం విజయవంతం చేసేందుకు బుధవారం కొత్తగూడెం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వనమా మాట్లాడుతూ, కేసీఆర్ కు ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే కలెక్టరేట్ పనులు పూర్తి చేశామని, కొత్తగూడెం వస్తున్నా వనమా అని సీఎం తనతో ఫోన్లో మాట్లాడడం తనమీద మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. సీఎం రాక సందర్భంగా కొత్తగూడెం పట్టణం అంతా గులాబీమయం చేస్తున్నామని, నూతన కలెక్టరేట్ ప్రారంభంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ తమ జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నారని, సీఎం కృషితోనే భద్రాద్రి జిల్లాకు మెడికల్, నర్సింగ్ కళాశాల, నూతన కలెక్టరేట్ మంజూరు అయిందని వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు సీఎం విడుదల చేస్తారని ఎంతో ఆశతో ఉన్నానని వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి సీఎం కేసీఆర్, కేటీఆర్ ఎంతో సహకరించారని కొత్తగూడెం ప్రజల తరపున కెసిఆర్, కెటిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధి కోసం తాను అడిగిందల్లా ఇచ్చారని తెలిపారు. జీవితాంతం కేసీఆర్ కు రుణపడి ఉంటామని తెలియచేశారు. పేద ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారని వనమా పేర్కొన్నారు. కెసిఆర్ పిలుపుతోనే, కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీలో చేరానని, ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని వనమా తెలిపారు పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని తెలిపారు. పలువురు సీఎంల దగ్గర పని చేసిన అనుభవం తనకుందని, సీఎం కార్యక్రమానికి మంత్రులు పువ్వాడ, హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు,వద్దిరాజు రవిచంద్ర బండి పార్థసారథి రెడ్డి, విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాతా మధు,– జిల్లా శాసనసభ్యులు హరిప్రియ, మెచ్చా నాగేశ్వరరావు, సండ్రా వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, జెడ్పీన్ కోరం కనకయ్య, దిండిగల రాజేందర్ హాజరవుతారని సభాస్థలి దగ్గరకు ఉదయమే అందరూ 10 గంటలకు ప్రజలు హాజరవుతారని వనమా తెలిపారు.

## జిల్లాస్థాయి మెగా డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు

**మఠంపల్లి,జనవరి11,మనంన్యూస్:** మండల పరిధిలోని యాతవాకిళ్ళ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 13న అంబేద్కర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మెగా డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. బుధవారం డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.... ఈ పోటీల్లో పాల్గొనే వారు రూ. 500లు ఎంట్రి ఫీ చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలిచిన విజేతలకు మొదటి బహుమతి రూ. 10,016, 2వ బహుమతి రూ. 7,016, 3వ బహుమతి 5,016, 4వ బహుమతి రూ. 3,016 రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8186822872, 934639292397 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## పేదలకు రేషన్ పంపిణీ చేయాలి



**హుజూర్నగర్,జనవరి11,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతినెల 5నుండి నిరుపేదలకు రేషన్ దుఖాణాల ద్వారా అందిస్తున్న నిత్యావసర సరుకులు ఈనెల 10తేది వచ్చిన పంపిణీ చేయడం లేదని దీనితో నిరుపేదలకు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొన్నదని తక్షణమే రేషన్ దుఖాణాల ద్వారా నిత్యావసర సరుకులు బియ్యం, పంచదారా పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం సామాజిక కార్యకర్త మన్సూర్ అలీ ఆర్డివోకు వినతిపత్రం అందజేశారు. 10వ తేది వచ్చిన నిత్యావసర సరుకులు పంపిణీ చేయకపోవడం డీలర్లు, అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో రేషన్ వినియోగదారులు రోజు రేషన్ దుఖాణాల చుట్టు తిరుగుతున్నారని తక్షణమే రేషన్ దుఖాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు.

## కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేయాలి

**– రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**ఖమ్మం, జనవరి 11 (మనం బ్యూరో) :** కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం మంత్రి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభోత్సవంపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సముదాయంలో గదులు పరిశీలించి, కార్యక్రమ నిర్వహణకు ఏది అనుకూలంగా ఉంటుందో సూచనలు చేశారు. మంత్రుల వెంట ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, కమిషనర్ శ్వేతా మహంతి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనర్లు ఏవి రంగనాథ్, విష్ణు యస్. వారియర్, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు జి. శ్రీనివాసరావు, టీఎస్ ఎంఐడిసి ఎండి చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అక్షారభ్యాసం



**చింతపల్లి జనవరి 11(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొల్లపల్లి, ఉమ్మాపురం అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షారభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ జ్నానేశ్వరి పాల్గొని అంగన్వాడీ కేంద్రాల బలోపేతం కోసం టీచర్లంతా బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# విశ్వ యువశక్తి ప్రతినిధి ....వివేకానందుడు

అఖండ తేజోమయ స్వరూపులుగా యువశక్తిని నిత్యం భావించిన వివేకానందుడు భారతీయ ఆత్మ యువతేనని అన్ని సందర్భాలలో ఉద్ఘాటించాడు.

గురువును వివేకానందుడు శ్వాసించినట్లుగా మరెవరూ శ్వాసించలేదు.

గురు శిష్య అనుబంధానికి సిసలైన ప్రతీక రామకృష్ణ పరమహంస వివేకానందులు..

"లేవండి, మేల్కోండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి. లేవండి...మేల్కోండి!.. "

"మిమ్మల్ని మీరు మేల్కొల్పుకొని ఇతరులను మేల్కొల్పండి... ఇకపై నిద్రించకండి.... "

"మీరు మరణించే లోపే జీవిత పరమావధిని సాధించండి. లేవండి.. మేల్కోండి.."

మరణం మనిషి దేహాన్ని మాయం చేయగలదేమో కాని సాధించిన ప్రగతిని కాదని వివేకానంద అంటారు.

అనంత శక్తివంతులైన యువత తలుచుకుంటే అసాధ్యమంటూ ఏమీ లేదని ప్రపంచ గతిని గమనాన్ని మార్చే దిశగా యువతను సిద్ధం చేసిన వ్యక్తిత్వ వికాస ధురీణుడు వివేకానందుడు..

చికాగో ప్రసంగానంతరం ప్రపంచం నీరాజనం పట్టినప్పటికీ తాను ఏదీ అంటించుకోకుండా మాతృభూమికి ప్రణమిల్లిన తీరు ఈనాటి యువత అలవరుచుకోవలసిన లక్షణం..

నరేంద్రుడిగా ఎంత అల్లరి చేశాడో వివేకానందుడిగా దేశ పుత్రునిగా తన అనర్ఘళ ఉపన్యాస చాతుర్యంతో ,అసాధారణ ప్రతిభతో ప్రపంచాన్ని విస్మయపరిచాడు. ఇనుప నరాలు ఉక్కు కండరాలు ఉన్న యువతతో తానేదైనా సాధించగలనని ఆచరణలో నిరూపించాడు..ఈనాటికీ యువత ఆయనను మార్గదర్శకంగా తీసుకుని విజయాల వైపు నడుస్తున్న చరిత్ర వాస్తవం.

గమ్యం చేరేవరకూ ఎక్కడా నిలవకండి.. ఎప్పుడూ జాగృతంగానే ఉండండి.

ఆగటం వివేకానందుడి నిఘంటువులో లేదు.39 సంవత్సరాల తన జీవిత కాలంలో ఆఖరి శ్వాస వరకు యువతను ప్రేరేపించటమే లక్ష్యంగా సాగినవాడు వివేకానంద.స్వీయ ఆత్మ పరిశీలనతో నిరంతరం మెలకువతో



ఉండటం వల్ల చెడు అనేది మనస్సుకు రాదనేది ఆయన సిద్ధాంతం...

బలమే జీవితం, బలహీనతే మరణం.

దేహ దారుఢ్యం,మనో నిశ్చలత, స్థితప్రజ్ఞత అనేవి మనిషి బలాలని ఆ బలమే విజయానికి మూలమంటూ బలహీనత మరణంతో సమానమని జీవచ్ఛవంగా బ్రతకరాదని స్పష్టం చేశాడు.

వజ్ర సంకల్పం మనసులో ఉన్న యువత ఈ దేశానికి కావాలని వివేకానందుడు కోరుకున్నాడు.

ఏది సాధించాలన్నా కావల్సింది సంకల్పమని సంకల్ప సిద్ధి ఉన్న యువత దేశానికి ప్రాణమని భావించారు.అందుకే తన ప్రతి కదలిక వారి కోసమే సంకల్పించారు.

ఆధునిక యువతపైనే నాకు విశ్వాసం ఉంది... నేను నిర్మించిన ఆదర్శాన్ని దేశమంతా వ్యాప్తి చేసేది వారే, అలాంటి యువత ముందు బలిష్టంగానూ, శక్తి సంపన్నులుగానూ, ఆత్మ విశ్వాసులుగానూ, రుజువర్తనులుగానూ మారాలి. ఇలాంటి యువత వందమంది ఉన్నా చాలు, ఈ ప్రపంచాన్నే మార్చేయవచ్చని యువశక్తిని స్వామి వివేకానంద కొనియాడారు.

కొండలను పిండి చేసే యువత దేశంలో అన్ని రంగాలలోకి రావాలని అప్పుడే నవ సమాజ స్థాపన సాధ్యమని వివేకానందుని ఉవాచ.

మీరంతా మహత్కార్యాలు సాధించడానికే జీవించామని విశ్వసించండి. బలం, శక్తి మీలోనే ఉన్నాయని గుర్తించండి. విశ్వాసంతో లేచి నిలబడి ధైర్యంగా బాధ్యతలను మీ భుజ స్కంధాలపై వేసుకోండి. భవిష్యత్తుకు మీరే బాధ్యులమని తెలుసుకోండి....

ఎప్పుడైతే యువశక్తి దేశ బాధ్యతను మోయటానికి సిద్ధపడుతుందో ఇక భారతదేశం ప్రపంచ మొదటి స్థానానికి చేరుకుంటుందని వివేకానందుడు బలంగా నమ్మారు.

ప్రారంభం అతి స్వల్పంగా ఉందని నిరాశపడకండి. క్రమంగా ఘనమైన ఫలితాలను సాధిస్తారు.... సాహసంతో పని చేయండి అంటూ నిద్రాణమైన ఉన్న యువతను మేల్కనమ్మరు.

ఏ పనికైనా మొదటి అడుగు చిన్నగానే మొదలు అవుతుందని నిరాశ నిస్పృహ చెందకుండా కృషి చేస్తే అదే అడుగు ఉప్పెన గా ఎగసిపడి ఫలితాన్ని ఇస్తుందని తన అజరామర ప్రయాణం ద్వారా నిరూపించారు వివేకానంద.

తన ఆత్మశక్తితో గురువు ఆకాంక్షను పరిపూర్ణం చేసిన శిష్యునిగా,తమందరి గురువుగా వివేకానందను కీర్తించటం వెనుక ఆయన సాగించిన కఠోర సాధనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఆచరించటమే యువజనోత్సవ నినాదం...

"నిజాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మితేనే విజయం వరిస్తుంది...
నెమ్మదిగానైనా సరే మనం జయించి తీరతాం..."

**.....వివేకానంద**



**– అట్లూరి.వెంకటరమణ**
**కవి రచయిత అధ్యాపకుడు**
**9550776152**